<u>**నూతన పాసుపోర్ట్ రూల్స్ ప్రకటన**</u>

డిసెంబర్ 23, 2016

1. పాసుపోర్ట్ జారీ ప్రక్రియ ను క్రమబద్ధీకరణ మరియు సరళీకృతం చేసి ఈ ప్రక్రియను తేలిక చేయటానికి విదేశీ వ్యవహారాల మంత్రాలయం పాసుపోర్ట్ విధానం లో అనేక మార్పులు చేపట్టింది మరియు దీని వలన పాసుపోర్ట్ కొరకు దరఖాస్తు చేసే భారత నాగరికులు ప్రయోజనం పొందగలరు. పై చర్యల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

**పుట్టిన తేదీ ఆధారం:**

2. పాసుపోర్ట్ రూల్స్ 1980 లోని ప్రస్తుత చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం, 26/01/1989 ముందు లేక అదే రోజు జన్మించిన దరఖాస్తుదారులు అందరు పాసుపోర్ట్ పొందాలంటే జన్మ ధృవీకరణ పత్రాన్ని తమ పుట్టిన తేదీ (DoB) కు ఆధారంగా తప్పనిసరిగా జతచేయాల్సివున్నది. ఇప్పుడు పాసుపోర్ట్ దరఖాస్తుదారులు అందరూ పాసుపోర్ట్ దరఖాస్తు చేసినప్పుడు ఈ క్రింది పత్రాలు ఏవైనా తమ DOB ఆధారంగా జమ చేయవచ్చు:

(i) జన్మ & మృతి రిజిస్ట్రార్ లేక మున్సిపల్ కార్పొరేషన్ లేక జన్మ & మృతి నమోదు చట్టం, 1969, క్రింద భారత్ లో జన్మించిన పిల్లల జన్మ ను నమోదు చేయటానికి అధికారం ఇవ్వబడిన ఏ సంస్థ అయిన జారీ చేసిన బర్త్ సర్టిఫికేట్ (BC);

(ii) చివరిగా హాజరు అయిన విద్యాలయం/గుర్తింపు పొందిన ఎడ్యుకేషనల్ బోర్డు జారీ చేసిన మరియు దరఖాస్తుదారు DOB కలిగివున్న బదిలీ/విద్యాలయం వదలిపేసిన/మెట్రిక్యులేషన్ సర్టిఫికేట్

(iii) ఆదాయ పన్ను విభాగం వారు జారీ చేసిన దరఖాస్తుదారు DOB కలిగివున్న PAN కార్డ్

(iv) దరఖాస్తుదారు DOB కలిగివున్న ఆధార్ కార్డ్/ఈ-ఆధార్

(v) దరఖాస్తుదారు DOB ను కలిగి వున్న మరియు అతని పనిచేస్తున్న/పనిచేసిన మంత్రాలయం/విభాగం యొక్క అడ్మినిస్ట్రేషన్ ఇన్ చార్జ్ ధృవీకరించిన అతని సర్వీస్ రికార్డు నుండి తీసిన ప్రతి (ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో మాత్రమే) లేక పే పెన్షన్ ఆర్డర్ (పదవి విరమణ చెందిన ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో)

(vi) దరఖాస్తుదారు DOB ను కలిగి వున్న రాష్ట్ర ప్రభుత్వం లోని రవాణా విభాగం వారు జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్

(vii) దరఖాస్తుదారు DOB ను కలిగి వున్న భారత ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన ఎలెక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ (EPIC)

(viii) పబ్లిక్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్లు/కంపెనీలు జారీ చేసిన పాలసీ ఇన్సూరెన్స్ హోల్డర్ DOB కలిగివున్న పాలసీ బాండ్

**ఇంటర్ మినిస్టిరియల్ కమిటీ నివేదిక**

3. పాసుపోర్ట్ దరఖాస్తులకు సంబంధించిన అనేక అంశాలు అనగా పాసుపోర్ట్ లో తండ్రి పేరు పేర్కొనకూడదని తల్లి/బిడ్డ గట్టిగా కోరడం మరియు దత్తత తీసుకున్న పిల్లలు మరియు సింగల్ పేరెంట్ యొక్క పిల్లలకు సంబంధించిన అంశాలను పరిశీలించదానికి విదేశీ వ్యవహారాల మంత్రాలయం మరియు స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రాలయం నుండి ముగ్గురు అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు అయ్యింది. కమిటీ యొక్క నివేదికను విదేశీ వ్యవహారాల మంత్రి ఆమోదించారు.

కమిటీ చేసిన సూచనల ఆధారంగా ఈ క్రింది విధానాత్మక మార్పులు చేయబడ్డాయి:

(ix) ఇప్పుడు ఆన్ లైన్ దరఖాస్తు దరఖాస్తుదారును కేవలం తండ్రి పేరు లేక తల్లి పేరు లేక చట్టపరమైన సంరక్షకుడి పేరు మాత్రమే, అనగా ఇద్దరు కాదు ఒకరి పేరు మాత్రమే, కోరుతుంది. ఇది సింగల్ పేరెంట్లు కూడా తమ పిల్లలకు పాసుపోర్ట్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి మరియు దరఖాస్తుదారు కోరిక పై తండ్రి లేక తల్లి పేరు ముద్రించ కుండా పాసుపోర్ట్లు జారీ చేయటానికి అవకాశం కల్పిస్తుంది.

(x) పాసుపోర్ట్ రూల్స్ 1980 లో చెప్పబడిన ప్రస్తుత 15 అనుబంధాలను 9 కు తగ్గించబడ్డాయి. అనుబంధాలు A, C, D, E, J మరియు K తొలగింపబడ్డాయి మరియు కొన్ని అనుబంధాలను విలీనం చేయబడ్డాయి.

(xi) దరఖాస్తుదారు జతపరచవలసిన అనుబంధాలు ఇక పై మామూలు కాగితం పై స్వయంధృవీకరణ తో జమ చేయవచ్చు. ఇక నుండి నోటరీ/ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్/ ఫస్ట్ క్లాస్ జుడీష్యల్ మెజిస్ట్రేట్ వారి ధృవీకరణ/ వారి ప్రమాణం/వారి ముందు ప్రమాణం చేయడం అవసరం లేదు.

(xii) పెళ్లి చేసుకున్నా దరఖాస్తుదారులు అనుబంధం K లేక మేరేజ్ సర్టిఫికేట్ జమ చేయనవసరం లేదు.

(xiii) విడిపోయిన లేక విడాకులు తీసుకున్న వ్యక్తుల విషయములో పాసుపోర్ట్ దరఖాస్తు అతని/ఆమె భాగస్వామి పేరు కోరదు. అటువంటి దరఖాస్తుదారులు కనీసం డైవోర్స్ డిక్రీ కూడా ఇవ్వనవసరం లేదు.

(xiv) జన్మ ధృవీకరణ పత్రం లేక మెట్రిక్యులేషన్ సర్టిఫికేట్ లేక ప్రకటనాత్మక కోర్ట్ ఆర్డర్ వంటి DOB ఆధారం కలిగివుండని అనాధ పిల్లలు , ఇక పై దరఖాస్తుదారు DOB ను నిర్ధారిస్తూ తమ అధికార లెటర్ హెడ్ పై అనాధాశ్రమం/చైల్డ్ కేర్ హోం వారు ఇచ్చిన డిక్లరేషన్ ను జమ చేస్తే చాలు.

(xv) పెళ్లి బంధం నుండి కాకుండా పుట్టిన పిల్లల విషయములో, ఆ పిల్లల పాసుపోర్ట్ గురించి దరఖాస్తు చేసిన దరఖాస్తుదారు కేవలం అనుబంధం G మాత్రం పాసుపోర్ట్ దరఖాస్తు తో పాటు జతపరచవలసి వుంటుంది.

(xvi) దేశములో దత్తత చేసుకున్న పిల్లల పాసుపోర్ట్ జారీ విషయములో, నమోదు చేయబడ్డ దత్తత దస్తావేజు ఇకపై జమ చేయనక్కరలేదు. అటువంటి దస్తావేజు లేనప్పుడు, పాసుపోర్ట్ దరఖాస్తుదారు మామూలు కాగితం పై దత్తతను తెలియచేయవచ్చు.

(xvii) ఐడెంటిటీ సర్టిఫికేట్ (అనుబంధం –B)/ నో ఒబ్జెక్షన్ సర్టిఫికేట్ (అనుబంధం-M) పొందని మరియు త్వరగా పాసుపోర్ట్ కోరుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఇకపై తను పాసుపోర్ట్ జారీ సంస్థకు సామాన్య పాసుపోర్ట్ జారీ కొరకు దరఖాస్తు చేశానని తన ఆఫీస్ కు ముందస్తుగా తెలుపుతూ లేఖ వ్రాసానని అనుబంధం-N లో ఒక సెల్ఫ్-డిక్లరేషన్ ఇచ్చి పాసుపోర్ట్ పొందవచ్చు.

(xviii) తమ తల్లితండ్రుల పేరు స్థానంలో తమ గురు పేరు నమోదు చేయబడ్డ భారత ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన ఎలెక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ (EPIC), PAN కార్డ్, ఆధార్ కార్డ్ లలో ఏదో ఒక పత్రం జత చేసి సాధులు/ సన్యాసులు పాసుపోర్ట్ లో తమకు జన్మనిచ్చిన తల్లి/తండ్రి పేర్ల స్థానములో అధ్యాత్మిక గురు పేరుతో పాసుపోర్ట్ కొరకు దరఖాస్తు చేయవచ్చు.

4. పై మార్పులకు ప్రభావం ఇవ్వటానికి అవసరమైన నోటిఫికేషన్లు త్వరలో అధికారిక గెజిట్ లో ముద్రింపబడతాయి. ఈ సవరించబడిన నియంత్రణలపై భారత్ లోని మరియు విదేశాలలోని అన్నీ పాసుపోర్ట్ జారీ అధికారులకు ఆదేశాలు పంపబడుతున్నాయి.

5. పాసుపోర్ట్ రూల్స్ లోని పై మార్పులు పాసుపోర్ట్ దరఖాస్తుదారులకు పాసుపోర్ట్ పొందే ప్రక్రియ ను మరింత సులభం చేస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రాలయం ఆశిస్తుంది. అదే

సమయములో, సులభతరం చేయబడిన ప్రక్రియలు మరియు శిక్షితులై ప్రేరణ పొంది వున్న ఉద్యోగుల ద్వారా పాసుపోర్ట్ సంబంధిత సేవలను ప్రజలకు సమయములో, పారదర్శకంగా, మరింత సులభతర మరియు నమ్మకమైన పద్ధతిలో అందించటాన్ని కొనసాగించటానికి మంత్రాలయానికి వీలు కల్పిస్తుంది.

న్యూ ఢిల్లీ
డిసెంబర్ 23, 2016